# ఎడ్వంచర్

## శరత్ బాబు

నాలుగు రోడ్ల జంక్షన్ ప్రక్కనే ఉన్న దావూద్ టీ బంకు ముందు ఆటోని ఆపాడు చలపతి.

క్రిందికి దిగి జేబులోంచి బీడీని తీసి పళ్ళమధ్య బిగించాడు. అగ్గిపుల్లతో వెలిగించాడు. ఘాటుగా దమ్ము లాగాడు. చలికాలం కావటంవల్ల పొగ లోనికివెళ్ళి ప్రాణం కాస్త కుదుటపడింది.

"సింగిల్ చాయ్" అంటూ పావలా తీసి దావూద్ ముందు పడేటట్లు విసిరాడు.

దావూద్ దాన్నేరుకుని పొగలు కక్కుతున్న టీని చిర్నవ్వుతో అందించాడు. చలపతి కప్పుని పైకెత్తి కొద్దికొద్దిగా గొంతులోకి ఒంపుకోసాగాడు. మధ్యమధ్యన బీడీని దమ్ములాగి చివరికంటా కాల్చి విసుగొచ్చి విసరికొట్టాడు. టీ పూర్తిచేసి అక్కడున్న బెంచీమీద చతికిలబడ్డాడు.

అప్పటికే వీధులన్నీ నిర్మానుష్యంగా ఉన్నాయి. అరుదుగా ఉండుండి లారీలు. కారులు రొదచేస్తూ రోడ్డెమ్మట పరుగెడుతున్నాయి. మరో అర్ధగంటలో రెండో ఆట సినిమాలు వదిలేస్తాడు. ఆ బాడిగ చూసుకుని స్టేషన్కి వెళ్ళి ఆటోలోనే పడుకుంటే తెల్లవారుఝామున వచ్చే రైలు ప్రయాణీకుల బాడిగ తగుల్తుంది. అప్పటిదాకా చెయ్యాల్సిందేమీ లేదు. ఇంచుమించుగా ప్రతిరోజూ చలపతి దినచర్య ఇంతే!

ఆ రోజు వరుసగా బాడిగలు తగిలాయి. అప్పటికి వందపైగా రాబడి వుంది. అంటే తనకు రూపాయికి పావలా లెక్కన పాతిక ముడతాయి. తెల్లవారేలోగా కనీసం మరో పదిఅయినా తన వాటాకు వస్తుందన్న ఊహ అతనికి కొత్త ఉత్సాహాన్నిచ్చింది.

అయితే ఇలా పది, పరకా తీసుకెళ్ళి ఎన్నాళ్ళని చాలీచాలని బ్రతుకు వెళ్ళబుచ్చటం– లోటులతో, బాధలతో గానుగెద్దులా జీవితం గడపటం. తన జీవితమంటే తనకే ఎంతో విసుగ్గా వుంది. దేవిడ్ తన కళ్ళముందే హైదరాబాద్ చేరాడు. తన సిఫార్సువల్లనే కాంట్రాక్టరు శివరావుగారి కారు తుడవటానికి కుదిరాడు. ఒక్క సంవత్సరం తిరిగేసరికి తానూ కాంట్రాక్టరుగా మారి కార్లలో తిరిగే అదృష్టాన్ని సంపాదించుకున్నాడు.

అలా థ్రిల్లింగ్గా వుంటేనే జీవితం. అందుకే ఆ రోజు ముందెన్నడూ చేయని ఎడ్వంచర్ చేయాలని కృతనిశ్చయానికి వచ్చాడు.

చలపతి హైదరాబాద్ చేరి ఐదేళ్ళయింది. ఆటోరిక్షా డ్రైవర్గానే జీవి

తాన్ని ప్రారంభించాడు. అప్పట్నుంచి రోజుకి కిరాయిపోను పది పైగా సంపాదిస్తున్నాడు. ఒంటరివాడు. పెళ్ళిచేసుకోవాల్సిన అవసరం తొందర చేస్తున్నా తన సంపాదన ఇద్దరికి సరిపడదని సరిపెట్టుకున్నాడు. ఒళ్ళు నెప్పులు పెడుతున్న రోజే మందు కొడతాడు. ఆదివారం మాత్రం తప్పనిసరిగా సుఖాన్ని కొనుక్కుంటాడు.

ఈ రొటీన్‌లోంచి బయట పడాలని ఎంతో సాధించాలని ఎన్నోమార్లు ప్రయత్నించాడు. కాని ఫలితం కన్పించలేదు. అంతెందుకు స్వంతంగా ఆటోని కొనాలని ప్రయత్నించినా సాధ్యం కాలేదు. బ్యాంకుల నుంచి ఋణ సహాయం లభిస్తుందని తెలియగానే కొండెక్కినంత సంతోషపడ్డాడు. అప్లికేషను పట్టుకుని బ్యాంకు ఏజెంటు చుట్టూ ఎన్నోమార్లు ప్రదక్షిణాలు చేశాడు. తన వెనుక అప్లికేషన్ పంపిన రసూల్‌కి డబ్బు ఇచ్చారు కాని తనకు రాలేదు. రసూల్‌నే అసలు విషయం అడిగాడు.

"అరెయార్.... అప్లికేషన్ పంపంగానే ఇస్తారా. ఒక పచ్చనోటు నీది కాదనుకొని ఏజెంటుని త్రీ ఏసెస్‌కో, నూర్జహాన్ బార్‌కో కొట్టుకెళ్ళి కాబరే చూపిస్తూ మందు కొట్టించు. మర్నాడే నీకు డబ్బు యిస్తాడు" చెప్పాడు రసూల్ తన విజయ రహస్యాన్ని.

అది తెలయగానే అతి ప్రయాస మీద వంద రూపాయలు అప్పు సంపాదించి ఏజెంటు వద్దకు పరుగెత్తుకు వెళ్ళాడు.

"సారి.... మా బ్రాంచి కోటా అయిపోయింది. ఇంకా ఎక్కువ శాంక్షన్‌చేసే అధికారం నాకు లేదు. నెక్టు ఎలాట్‌మెంట్‌లో ఆలోచిద్దాం."

జవాబు వినగానే ఉసూరోమంటూ తిరిగి వచ్చేశాడు.

చలపతి ఆలోచిస్తున్నంతలోనే రీగల్‌లోని హిందీ సినిమా వదలి పెట్టారు. జనం గుంపులు గుంపులుగా బయటకు వచ్చారు.

చలపతి లేచి ఆటోని స్టార్టు చేసి గేరు మార్చి వేగంగా ముందుకు పోనిచ్చాడు.


సినిమాహాలుని సమీపిస్తుంటే ఎవరో చప్పట్లు కొట్టి పిల్చారు. ఆపి వారి వంక చూశాడు చలపతి ఎవరో కుటుంబరావు తన నూట ఇరవై కేజీల భార్యామణి తోను నలుగురు పిల్లలతోను ఆటోవద్దకు రాబోయాడు.

"సైసాబ్. కార్ఖానాకు వెళ్ళాలి." అంటూ చేయి అడ్డంగాఆడించి ముందుకు లాగించాడు.

దూరంగా గేటుకి నూట యాభై గజాల దూరంలో లైటు స్థంభం నీడలో ఒంటరిగా ఒక యువతి నిలబడి వుంది. తిన్నగా ఆమె ముందుకు వెళ్ళి ఆటోని ఆపాడు. అసలా రోజు అటువంటి ఒంటరివాళ్ళ కోసమే ఎదురు చూస్తున్నాడు.

"మేమ్ సాబ్.... ఆటో కావాలా?" తల బయటపెట్టి ఆ యువతిని పరీక్షగా చూశాడు.

లైటు కాంతిలో ఆమె మెడలోని రాళ్ళ నెక్లెస్ తళుక్కుమంటోంది. చెవులకున్న రింగులు, చేతులకున్నరాళ్ళ




గాజులు చూసి చిర్నవ్వుతో వెలిగింది చలపతి ముఖం.

"రావాలి.... మలక్‌పేట న్యూ కాలనీ వెళ్ళాలి." అందా యువతి.

చలపతి తన రొట్టె విరిగి నేతిలోపడి నంతగా నంతోషించాడు. మలక్‌పేట దాటి మూడు ఫర్లాంగులు ముందుకు వెళితేగాని న్యూ కాలనీ రాదు. పైగా ఆ రోడ్డు మామూలుగానే నిర్మానుష్యంగా వుంటుంది. పైగా రోడ్డుకు నమీపంగా పాడుబడ్డ మండపం కూడా వుంది అందు లోకి ఆమెను సులభంగా తీసుకెళ్ళవచ్చు

"మీటరుకు అదనంగా ఒకరూపాయి యివ్వండి"

అన్నాడు వినయంగా చలపతి.

"ఎందుకు ?"

"దూరాన్ని బట్టి. మీరే చెప్పండి. వచ్చేటప్పుడు ఖాళీగా రావాలి."

"అయితే వెళ్ళు. వద్దులే."

"లేదు మేమ్ సాబ్. మరో అర్ధ రూపాయిఅయినా ఎక్కువ ఇప్పించండి. ఎక్కండి" అన్నాడు చలపతి బేర మాడితే చేతి కందిన అవకాశం ఎక్కడ హరించుకుపోతుందోనన్న భయంతో.

ఆమె ఆటోలో ఎక్కికూర్చుంది.

చలపతి ఆటోని వెనక్కి త్రిప్పి వేగంగా పరుగెత్తించాడు.

మలక్‌పేట సమీపిస్తుంటే గుండెలు దడదడలాడాయి

శరీరం కంపిస్తోంది.

ఆమె అరచి గొడవ చేస్తే అన్న ఆలోచన వచ్చిందే తడవుగా ఒంటిచేతో హాండిల్ పట్టుకుని మరోచేతితో జేబులో వున్న స్ప్రింగ్ నైఫ్‌ను తడిమి చూసు కున్నాడు.

మలక్‌పేట దాటగానే మలుపు తిప్పి మట్టి రోడ్డు వెంట ముందుకు రానిచ్చి పాడుపడ్డ మండపం వద్దకు తీసుకు వచ్చాడు.

"ఇటెక్కడికి?" అంటూ వెనుక నుంచి ఆమె ప్రశ్నిస్తున్నా పట్టించుకో నట్లు ఆటో రోడ్డు మీద వెళ్ళే ఎవరి

దృష్టిలో పడకుండా గోడవారగా ఆపాడు ఆ మండపానికి పైకప్పు లేదు మొండి గోడలు శిథిలావస్థలో ఉన్నాయి.

క్రిందకు దిగి జేబులోంచి కత్తి తీసి స్ప్రింగ్ నొక్కి-సిద్ధంగా ఉంచుకున్నాడు.

"అరచి గోల చేశావంటే ఈ కత్తి నీ ప్రాణాలను తీస్తుంది....దిగు"అన్నాడు కఠినంగా చలపతి.

కత్తిని చూడగానే ఆ యువతి బిక్క-చచ్చిపోయి గోల చేయకుండా క్రిందకు దిగింది.

"లోనికి పద." కటువుగా అన్నాడు చలపతి.

చెప్పినట్లుగానే ఆమె ముందుకు దారి తీసింది. ఆ వెనుకనే చలపతి నడిచాడు.

చీరకు, జాకెటుకి మధ్యన జానెడు పైగా సన్నంగా ఆమె వీపు కన్పిస్తోంది. రెండు కొండల మధ్య లోయలా వుంది వెన్నెముక. నడకలో చలించే నడుము. ఊగిసలాడే ఎత్తయిన పిరుదులను చూస్తుంటే చలపతిలో వెచ్చని ఆలోచన మసిలింది.

"ఆగిక్కడ. నీ మెడలోని నెక్లెస్ చేతులకున్న గాజులు. చెవి రింగులు అన్ని ఒలిచి ఈ కర్చీఫ్‌లో మూటకట్టు త్వరగా." అన్నాడు చలపతి మనసులోనే వాటి విలువను అంచనా వేసుకున్నాడు. మొత్తం పది, పదిహేనుకాసులుంటుంది బంగారం, అంటే ఏదెనిమిది వేల రూపాయలు కొద్దిపాటి సాహసంతోనే తాను సంపాదించబోతున్నాడు.

"ఏమిటీ దౌర్జన్యం?"అందాయువతి భయపడుతూనే.

"చెప్పినట్లు విను. లేదంటే...." "అంటూ పిడికిట్లో కత్తి పిడిని బిగించి ఆమె కంఠం క్రిందుగా దగ్గరకు రానిచ్చాడు.

"వద్దు.... తీస్తాను." అంటూనే ఆ యువతి రెండు చేతులు పైకెత్తి నెక్లెసు కొక్కెం విప్పసాగింది.

లోనెక్ బ్లౌజ్ లోంచి ఎత్తుగా ఉన్న ఎద పొంగులు ముందుకు దూసుకువచ్చి మగతనాన్ని సవాల్ చేస్తున్నట్లున్నాయి.

ఆమె మౌనంగా మిగిలిన వస్తువులన్నింటిని కూడా ఒలిచింది.

"గుడ్.... అలా చెప్పినట్లు వింటే నీ ప్రాణాలకేం భయంలేదు." అంటూ చలపతిచేతిరుమాలు అందించాడు.

అందులో వాటిని మూటకట్టి అతనికి అందించింది.

అందుకుంటూనే ఆమె చేతినందుకుని చిన్నగా నొక్కాడు.

వెచ్చని స్పర్శ నరనరాల్లోకి వెచ్చగా ప్రవేశించింది.

చలికాలం.


ఏకాంత ప్రదేశం.

సరసనే నిండు యవ్వనంలోని పడుచు యువతి మత్తయిన ఆమె అవయవాల వంక మరోసారి చూసి గుటకలు మింగాడు

సూటిగా ఆమె కళ్ళల్లోకి చూస్తూ గడ్డం క్రింద చేయిఉంచి చటుక్కున ఆమె పెదవులను చుంబించాడు.

తమాయించుకోలేక ఆమెను బలంగా చుట్టేసి పొదవుకున్నాడు. అంతే.... కాలం ఆ ఇద్దరిమధ్య స్తంభించిపోయింది.

ఆ అవసరంకూడా పూర్తికాగానే చలపతి ఆనందంగా లేచి దుస్తులు ధరించ




ాడు. చేతిలో నగల మూటను
తం వదలిపెట్టలేదు.
ాంటు తేలిగ్గా తగిలేసరికి అను
ంక్రి జేబులు తడుముకున్నాడు.
ర్స్ లేదు.
"ఏమిటి వెదకుతున్నావు. పర్స
మేనా ! నావద్దవుంది." అంటూ కిల
నవ్వింది ఆ యువతి అస్తవ్యస్తంగా
తనదుస్తులను సరిచేసుకుని లేచి నిల
తూ.
"ఇటివ్వు !" అంటూ చలపతి చేతిని
ముకు చాచాడు.
"నువ్వు చేసిందానికి నా ఫీజు తీసు
" అంటూ పర్స్ తెరచి ఆ యువతి
లోని వందరూపాయలు తీసుకొని
టు సందులోంచి లోనికినెట్టి ఖాళీ
చలపతికి అందించింది.
ఈసారి ఆశ్చర్యపోవటం చలపతి
యింది.

"అంటే...."
"ఇంకా అర్థంకాలేదా ? నే న
వేశ్యను. బేరాలకోసం సినిమా
ముందు తారట్లాడుతున్నాను. అం
నువ్వు కనిపించావు. నీకూ నా అవ
ఉందేమోనని ఇలా వచ్చాను. అవ
తీర్చుకున్నావు. నా ముడుపు చెల్లింా
ఇక వెళ్ళు.... అన్నట్లు ఇంకా ఆ
నగలు మూట కట్టుకుతీసుకు వెళతా
ఆ మాటలతో చలపతి చేతుల్లో
ఆమె నగల మూట జారి క్రింద ప
వెనక్కి తిరిగి చూడకుండా ఆటో
కూర్చొని స్టార్ట్ చేసి ముందుకు ద
చాడు.
తనలాంటివాడు "ఎడ్వంచర్" చే
లని వున్నా చేయలేదని. జీవిత
ఏదీ సాధించలేడని గుణపాఠం న
కున్నాడు- పాపం చలపతి !!